ప్రతిపక్షం

www.prathipaksham.in

ఆదివారం 19.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 209 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

వుమెనిండియా సెమీస్ దారులు క్లిష్టతరం 12

ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. బస్సులను డిపోల నుంచి బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకున్నారు. సికింద్రాబాద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నగరంలో పర్యటించి, తెరిచిన దుకాణాలను మూసివేయించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బంద్ కారణంగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మెదక్, నిజామాబాద్, వికారాబాద్‌డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. దిల్‌సుఖ్ నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది.

బీసీ బంద్ సంపూర్ణం

రాష్ట్రమంతా ప్రశాంతం

- డిపోల నుంచి కదలని బస్సులు
- డిపోల ముందు నేతల నిరసన, ధర్నాలు
- మూతపడిన బడులు, కళాశాలలు
- దుకాణాలు, పెట్రోల్ బంకుల మూసివేత
- పని చేయని కార్యాలయాలు, బ్యాంకులు
- బందులో అన్ని పార్టీల భాగస్వామ్యం
- పలు ప్రాంతాలలో నిరసనకారుల ఆరెస్ట్
- పోలీస్ స్టేషన్ కు తరలింపు, విడుదల
- పీసీసీ చీఫ్, మంత్రులు, ఎమ్మెల్యేల నిరసన
- బీసీ నేతలు, కృష్ణయ్య, జాజుల, వీహెచ్
- ధర్నాలలో మాజీ మంత్రులు, నేతల బైఠాయింపు
- జన జీవనానికి విఘాతం: పలు చోట్ల ఇబ్బందులు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్18: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు శనివారం నాడు బంద్ నిర్వహించాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. దుకాణాలు, సినిమా టాకీసులు, పెట్రోల్ బంకులు సకలం మూతపడ్డాయి. కళాశాలలు, బడులు, కార్యాలయాలు నడవలేదు. దాదాపుగా జన జీవనం స్తంభించిపోయింది. బంద్ విజయవంతమైంది. ఉదయం ఐదు గంటలకే డిపోల ముందు కాంగ్రెస్‌పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ధర్నా చేయడంతో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు నిరసనలో పాల్గొన్నారు. బస్ డిపోల ముందు బీసీ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు నిరసనకు దిగారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా మద్దతు తెలిపాయి. అయితే, అత్యవసర సర్వీసులకు మాత్రం బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు మందకృష్ణ మాదిగ, బీసీ సంఘాల నేతలు ఎంజీబీఎస్ లో ధర్నా నిర్వహించారు. అటు మంత్రి కొండా సురేఖ రేతిఫైల్ బస్సు స్టాండ్ వద్ద నిరసనలో పాల్గొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి, పలువురు మంత్రులు జిల్లాలలో పాల్గొన్నారు. మాజీ మంత్రులు,

..:: మిగతా 2లో

నిరుద్యోగులను వంచించారు

పదేండ్లు యువతను దగా చేశారు

గ్రూప్ ఉద్యోగాలను అస్సలు పట్టించుకోలే

- నోటిఫికేషన్లు ఇవ్వకుండా వేధించారు
- పట్టించుకుంటే పదేండ్ల క్రితమే ఉద్యోగాలొచ్చేవి
- వాళ్ల కుటుంబీకులకే ఉద్యోగాలు కల్పించారు
- బీఆర్ఎస్ పై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి
- అయితే బడిలో లేదా ఉద్యోగంలో ఉండాలి
- రాష్ట్రంలో ఈ ఆలోచనతోనే పాలన కొనసాగుతోంది
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యలు
- గ్రూప్ 2 ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 18 : విద్యార్థి, నిరుద్యోగ యువత ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అమరుల త్యాగాల పునాదుల పై ఏర్పడిన తెలంగాణలో పదేండ్లు అధికారం చెలాయించినవాళ్లు ఒక్కక్షణం కూడా నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని మండిపడ్డారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో ఆయన గ్రూప్2 ఉద్యోగ నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవన్నారు. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదని పేర్కొన్నారు. పదిహేనేండ్లుగా గ్రూప్- 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? అంటూ ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశామని సీఎం తెలిపారు. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలను

..:: మిగతా 2లో



పాకిస్తాన్ ప్రతి అంగుళం 'బ్రహ్మోస్' పరిధిలో..

బ్రహ్మోస్ రేంజ్‌లో పాకిస్తాన్ లోని ప్రతి అంగుళం ఉటుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. 'ఆపరేషన్ సిందూర్' ట్రైలర్ మాత్రమేనన్నారు. భారత్‌కు విజయం ఒక చిన్న ఘటన కాదు, అలవాటని పేర్కొన్నారు.

11



తగిన సమయంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా

తగిన సమయంలో జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చెప్పారు. లడఖ్ కేంద్ర పాలిత ప్రాంత ప్రజలు లేవనెత్తిన డిమాండ్లకు కూడా తగిన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

11

ఇంకా మీరెప్పుడు మారతారు?!

- రెండేండ్లు గడిచినా అదే పరిస్థితి
- కొందరు అధికారుల తీరు సరిగా లేదు
- రాష్ట్రాభివృద్ధికి సమన్వయంతో పని చేయండి
- పథకాలు, అభివృద్ధిలో నిర్లక్ష్యం సహించేది లేదు
- ప్రభుత్వాని చెడ్డ పేరు తెస్తే కఠిన చర్యలు తప్పవు
- ఇక వారం వారం సీఎస్, సీఎంఓ నివేదికలు ఇవ్వాలి
- పలువురు ఉన్నతాధికారులపై సీఎం రేవంత్ ఆగ్రహం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 18: కొందరు ముఖ్యకార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం సీఎం నివాసంలో సీఎస్, సీఎంఓ కార్యదర్శులతో సీఎం సమావేశమయ్యారు. పథకాలు, అభివృద్ధి పనుల

..:: మిగతా 2లో

జయశంకర్ సార్ నా ఫేవరేట్

- తెలంగాణ సాధనలో టీచర్లది కీలక పాత్ర
- వాళ్ల సమస్యలపై పోరాడటం అందరి బాధ్యత
- పీఆర్సీ, పెండింగ్ డీఏ లు వెంటనే చెల్లించాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావం
- జాగృతి కార్యాలయంలో ఫెడరేషన్ లోగో ఆవిష్కరణ
- ఈ విషయం ముందే చెప్పిన 'ప్రతిపక్షం'

చిటుకుల మైసారెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, అక్టోబర్ 18 : టీచర్లకు ఇవ్వాల్సిన పీఆర్సీ తో పాటు పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. టీచర్ల గురించి గొప్పగా మాట్లాడే సీఎం కనీసం వారికి సమయానికి జీతాలు కూడా చెల్లిచంటం లేదని మండిపడ్డారు. జాగృతి ఆధ్వర్యంలో శనివారం నాడు 'తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్' (టీజేటీఎఫ్) ను కొత్తగా ఏర్పాటు చేశారు. లోగోను జాగృతి కార్యాలయంలో కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ ను ఏర్పాటు చేయాలనే ఆలోచన 12 యేండ్ల క్రితం నాటిదేనని చెప్పారు. ఇన్నాళ్లకు సమయం వచ్చిందన్నారు. తమ సంస్థ లైక్ మైండెడ్ పీపుల్ తో కలిసి పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణ జాగృతి ఏ విధంగా అందరితో కలిసి పనిచేసిందో

..:: మిగతా 2లో

ప్రతిపక్షం

జాగృతి ఉపాధ్యాయ సంఘం?

- కవిత మదిలో మెదులుతున్న ఆలోచన
- ప్రస్తుత సంఘాలు పోరాట పంథా వీడాయి
- ఫలితంగా అనేక సమస్యలు పెండింగులోనే
- ఉపాధ్యాయులలో కొనసాగుతున్న చర్చ
- పోరాట స్ఫూర్తి అండగా ఉంటే మేలని ఆకాంక్ష

చిటుకుల మైసారెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, అక్టోబర్ 14: ఉపాధ్యాయులలో ఓ చర్చ నడుస్తోంది. అనేక ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ, ఏ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ గతంలో మాదిరిగా పోరాట స్ఫూర్తి దెబ్బతిన్నది. గత ప్రభుత్వ హయాంలో పీఆర్సీ ఇచ్చినా, జీతాలు సరియైన సమయానికి ఇవ్వలేదనే భావనతో గత ప్రభుత్వాన్ని కసితో ఓడించిన ఉపాధ్యాయులు ప్రస్తుత ప్రభుత్వంలోనూ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్నికలప్పుడే ఉపాధ్యాయులు తమ ఓటు ద్వారా ప్రభావం చూపుతున్నారు తప్ప ఐదేళ్ల కాలం హరించుక పోతున్నది అనే భావన సగటు ఉపాధ్యాయుని లో మెదులుతున్నది. పాఠశాలకు వచ్చే ప్రతి ఉపాధ్యాయ సంఘానికి మొహమాటానికి సభ్యత్వాన్ని రాస్తున్న ఉపాధ్యాయులు అనేకులు. ఏ సంఘాన్ని ...

సంఘానికి రసీదు చింపుతూ పోతున్నరు. మరి, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాలని ప్రశ్నించలేవా? ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించలేవా? అనే ప్రశ్నలు

:: మిగతా 2లో

'జీఎస్టీ' సంస్కరణలతో మేలు

- భారీగా కొనుగోళ్లు పెరిగాయి
- వినియోగదారులకు అధిక ప్రయోజనాలు
- 3,169 ఫిర్యాదులు వస్తే 3,075 పరిష్కరించాం
- మీడియాతో కేంద్ర మంత్రులు నిర్మల, అశ్వినీ, గోయల్

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబర్18 : భారత్ ఆర్థిక వ్యవస్థ మీద జీఎస్టీ సంస్కరణలు గణనీయ ప్రభావాన్ని చూపాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. తద్వారా ఆశించిన ప్రయోజనాలను వినియోగదారులకు చేరుతున్నాయని చెప్పారు. కొనుగోళ్లు భారీగా పెరిగాయన్నారు. శనివారం ఢిల్లీలో కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూశ్ గోయల్‌తో కలిసి ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. నవరాత్రి వేడుకల తొలిరోజు జీఎస్టీ స్లాబ్ తగ్గింపు అమలులోకి వచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, మంచి ఫలితాలు వస్తున్నాయని

..:: మిగతా 2లో

ఘరానా దొంగ చేతిలో

కానిస్టేబుల్ దారుణ హత్య

- నిజామాబాద్‌లో నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే ఘాతకం
- ఐజీ, సీపీల నివాళులు కుటుంబ సభ్యులకు పరామర్శ

..:: 9లో

కేంద్రంపై సీఎం స్టాలిన్ ధ్వజం

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. అవినీతిపరులు బీజేపీలో చేరగానే కడిగిన ఆణిముత్యాలు ఎలా అవుతున్నారని ప్రశ్నించారు.

11

ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం

దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. డా. బిషంబర్ దాస్ మార్గ్‌లోని బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో ఈ భారీ అగ్నిప్రమాదం సంభవించింది.

11